


# కరపత్రం

SINCE 2014

గురువారం నవంబర్ 20 2025 | సంపుటి : 2 | సంచిక : 46 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

- ఆమె స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాం
- ఇందిరకు ఘనంగా నివాళి అర్పించిన సిఎం



జయంతి వేడుకల సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**హైదరాబాద్,నవంబర్19 :** పరిపాలనలో ఇందిరా గాంధీ ఒక రోల్ మోడల్ అని సిఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. బలహీన వర్గాలకు ఇందిరమ్మ పాలన సువర్ణ అధ్యాయమని సీఎం రేవంత్ చెప్పారు. భూ సంస్కరణలతో పేదలకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు. పాకిస్తాన్‌ను విడగొట్టి బంగ్లాదేశ్‌ను ఏర్పాటు చేశారని, ప్రపంచ దేశాల బెదిరింపులకు ఇందిరమ్మ భయపడలేదని సీఎం రేవంత్ తెలిపారు. మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా.. నెక్లెస్ రోడ్డులోని ఇందిరా గాంధీ విగ్రహానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్నామని, మహిళలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిథ్యం ఇస్తున్నామని సీఎం చెప్పారు. వెయ్యి ఆర్టీసీ బస్సులకు మహిళలను ఓనర్లను చేశామని గుర్తుచేశారు. ఇందిరాగాంధీ పాలన దేశానికి దిక్సూచి అని సీఎం రేవంత్ కొనియాడారు. వైఎస్ఆర్ హయంలో 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించారని, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ మోసం చేసిందని సీఎం విమర్శించారు. రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. 65 లక్షల చీరలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తామని, డిసెంబర్ 9 వరకూ ఇంటింటికీ చీరల పంపిణీ కొనసాగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మార్చి ఫస్ట్ నుంచి 8 వరకూ రెండో విడతలో చీరల పంపిణీ ఉంటుందని, రెండో విడతలో 35 లక్షల చీరలను పట్టణాల్లో పంపిణీ చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

మిగతాది 2లో



## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

### ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు

- » ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
- » సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో ప్రధాని మోడీ



**పుట్టపర్తి,నవంబర్19 :** సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు.

02

## అమిత్‌షాది మాటంటే మాటే.. మార్చిలోపు మావోయిజం అంతం

- కేంద్రమంత్రి బండి సంజయ్



**హుజూరాబాద్:** నక్సలైట్లు అడవుల్లో చనిపోతుంటే.. అర్బన్ నక్సల్స్ పదవులు అనుభవిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. అమాయక నక్సలైట్లను రెచ్చగొట్టి వాళ్ల చావులకు కారకులయ్యారని విమర్శించారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడారు. "నక్సలైట్లు చనిపోతే వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబసభ్యుల గుండెకోత మీకేం తెలుసు? నక్సలైట్ల తుపాకీని సమర్థించిన వారు కూడా నేరస్థులే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాది మాటంటే మాటే. మార్చిలోపు మావోయిజాన్ని పూర్తిగా అంతమొందిస్తాం"అని బండి సంజయ్ అన్నారు.



2 లో

## దసరా నాటికి ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

- మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్:** ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు.




2లో..

## హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అంటున్నారు

- ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్:** ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

## ఐ బొమ్మ ఇమ్మడి రవికి ఐదురోజుల పోలీసు కస్టడీ




2లో..

**హైదరాబాద్:** సినిమా పైరసీ కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న ఐబొమ్మ ఇమ్మడి రవికి నాంపల్లి హైకోర్టు ఐదురోజుల పోలీసు కస్టడీ విధించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

## సొంత పార్టీ నేతల వల్లే.. జూబ్లీహిల్స్ ఓడిపోయాం: కేటీఆర్



- » సొంత పార్టీ నేతల వల్లే.. జూబ్లీహిల్స్ ఓడిపోయాం: కేటీఆర్
- » కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారు
- » స్థానిక, జిల్లాల నుంచి వచ్చిన నేతల మధ్య సమన్వయమూ కారణమే
- » కాంగ్రెస్ పోల్ మేనేజ్మెంట్ ఎదుర్కోవడం కష్టమైంది
- » స్థానిక బీఆర్ఎస్ నేతలెవరూ ఎలక్షన్ ను పట్టించుకోలే

ఓటమిపై కార్యకర్తల అభిప్రాయాలు

2 లో




## సింగరేణి భవన్ వద్ద కవిత ఆందోళన

### అదుపులోకి తీసుకున్న పోలీసులు



**హైదరాబాద్,నవంబర్ 19 :** నాంపల్లిలోని సింగరేణి భవన్ వద్ద ఆందోళనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి సమస్యలను పరిష్కరించలేని అసమర్థ ప్రభుత్వమని దుయ్యబట్టారు. కార్మికుల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో.. కవితతో పాటు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, అధ్యక్షుడు తిప్పారపు సారయ్య సహా పలువురు నాయకులను నాంపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని ఠాణాకు తరలించారు. సింగరేణి భవన్‌ను కవిత ముట్టడిస్తుందన్న సమాచారంతో పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా.. పోలీసుల కళ్లుగప్పి ఆమె ఆటోలో సింగరేణి భవన్‌కు చేరుకుని ముట్టడికి ప్రయత్నించారు.




## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

- » రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్,నవంబర్ 19 :** రాష్ట్రంలో మహిళల అభివృద్ధి, ఆత్మవిశ్వాసం, హక్కుల బలోపేతం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిశలా శిశు, సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ అన్నారు. మహిళల సమస్యలు అనే అంశంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ నేడు బేగంపేటలోని ప్రజా భవన్లో నిర్వహించిన ఒక రోజు రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి సీతక్క హాజరయ్యారు.

మిగతాద్ది 2 లో



2 లో

## హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడలో విషాదం..

### లిఫ్టులో ఇరుక్కొని బాలుడి మృతి

**హైదరాబాద్:** నగరంలోని ఎల్లారెడ్డిగూడలో విషాద ఘటన చోటుచేసుకుంది. కీర్తి అపార్ట్‌మెంట్స్‌లో లిఫ్ట్‌లో ఇరుక్కొని బాలుడు మృతి చెందాడు.

## పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

- » ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు
- » కార్యకర్తలకు బిజెపి చీఫ్ రామ్ హెచ్చరిక



2 లో

**హైదరాబాద్,నవంబర్ 19** పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు.

## సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితా సవరణకు మరోసారి షెడ్యూల్ ప్రకటించింది.. నవంబర్ 20 నుంచి 23వ తేదీ వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది.

### స్పెషల్ డ్రైవ్

నవంబర్ 20న ఓటర్ల దరఖాస్తులు,అభ్యంతరాల స్వీకరణ,తప్పుల సవరణ




మిగతాది 2లో

కరపత్రం తెలుగు దిన పత్రిక

గురువారం నవంబర్ 20 2025

## పాలనలో ఇందిరాగాంధీ ఓ రోల్‌మోడల్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం డిసెంబరు 9 నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ పక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో అందజేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పంపిణీని మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఇందుకు నియోజకవర్గానికో ప్రత్యేక అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేసి.. వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని వివరించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకునేలా ప్రోత్సహించాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలను యజమానులను చేశాం. మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపట్టాం. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లోనూ మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించాం. అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయించాం. మహిళా మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు, మహిళా అధికారులు ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటాలని సీఎం అన్నారు.

## అందరినీ ప్రేమించు..అందరినీ సేవించు

మొదటిపేజీ తరువాయి

అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్,నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుధైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు.?

## మహిళల హక్కుల బలోపేతానికి కృషి

మొదటిపేజీ తరువాయి

పలువురు మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపే విధంగా నిపుణులు, మేధావులు, అధికారుల సలహాలు తీసుకుంటామని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత విషయంలో ఎన్నో చట్టాలు ఉన్నా.. సమాజ పోకడల వల్ల కొన్నిసార్లు ఆచరణకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కులు తెలుసుకోలేని పరిస్థితి కొన్నిసార్లు ఎదురవుతోందని అంటూ, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మహిళలకు విద్యా, ఉపాధి ఉద్యోగ, భద్రత విషయాల్లో ఎలాంటి ఫెసిలిటీస్ ఇవ్వాలి అన్న అంశాలపై చర్చించి నివేదిక రూపొందించాలని సూచించారు. మహిళా విధానము ఎలా ఉంటే బాగుంటుంది అనే అంశంపై రౌండ్ టేబుల్ కన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకొని, ఇక్కడ వచ్చే సలహాలు, సూచన ప్రాతిపదికగా మరోసారి త్వరలో భారీ సదస్సును నిర్వహిస్తామని సీతక్క వెల్లడించారు. ఃన్నారులు, పిల్లలు, మహిళలు ఉపాధి విద్య అంశాల్లో ప్రభుత్వం ఇంకా ఏమి చేయాల్సి ఉందో తెలుసుకుంటామని చెప్పారు. ఎన్నో ఆటంకాలను చేదించి దేశ ప్రధానిగా ఈ దేశ అభివృద్ధిలో ముద్ర వేసిన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలు ఆత్మగౌరవంతో ఎదగాలనీ ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళల ఆర్థిక సాధికారత కోసం తమ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వాలు చట్టాలు, విధానాలు తీసుకొచ్చుకునే విధంగా.. మీరిచ్చే సూచనలు సలహాలు ఉపయోగపడుతుందని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఒక చర్చ మాత్రమే కాదు..భవిష్యత్తు మహిళా విధానానికి పునాది వేసే చారిత్రక ఘట్టమని స్పష్టం చేశారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు శైలజా రామయ్యర్, అనిత రామచంద్రన్, దివ్య , దాసరి హరిచందన లతో పాటు వివిధ రంగాల్లో ప్రముఖ మహిళా ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## పార్టీలో ఉంటూనే సొంతవారిపై పోస్టులు

మొదటిపేజీ తరువాయి

బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టి జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సిరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

## దసరా నాటికి ఉప్పల్- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ - వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ - వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.

## దసరా నాటికి ఉప్పల్- నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పూర్తి

మొదటిపేజీ తరువాయి

అపార్ట్‌మెంట్ అయిదో అంతస్తులో నివాసం ఉండే నరుసు నాయుడు చిన్న కుమారుడు హర్షవర్ధన్ (5) మధురానగర్‌లోని శ్రీనిధి పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం పాఠశాల నుంచి తల్లి, సోదరుడితో పాటు ఇంటికి వచ్చిన బాలుడు లిఫ్ట్‌లో అయిదో అంతస్తులోకి వెళ్లాడు. తిరిగి కిందికి దిగుతున్న క్రమంలో 4, 5 అంతస్తుల మధ్య లిఫ్ట్‌లో ఇరుక్కుపోయాడు. వెంటనే బాలుడిని బయటకు తీయగా.. అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బంజారాహిల్స్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. బాలుడి మృతితో అపార్ట్‌మెంట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అంటున్నారు

మొదటిపేజీ తరువాయి

"మావోయిస్టుల ఎన్‌కౌంటర్లను తక్షణమే ఆపివేయాలి. ఎన్‌కౌంటర్లపై గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాం. మావోయిస్టుల పక్షాన న్యాయ పోరాటం చేస్తాం. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లం. అతన్ని నేనే డీజీపీకి సరెండర్ చేయించే వాడిని. హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అంటున్నారు. ఎన్‌కౌంటర్ అంటే పరస్పరం కాల్పులు జరపడం. ఏకపక్షంగా కాల్పులు జరపడాన్ని బండి సంజయ్ ఎన్‌కౌంటర్ అంటున్నారు. మావోయిస్టులతో చర్చించి సమస్యలను తెలుసుకోవాల్సింది పోయి చంపుతున్నారు. 2026 మార్చి కల్లా మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. అంతం చేయడానికి ఇదేమైనా యుద్ధమా? కాల్పులు విరమించుకుంటున్నామని ప్రకటించినా చంపుతున్నారు. దండకారణ్యంలో ఖనిజాల కోసమే మావోయిస్టులను చంపుతున్నారు" అని కూనంనేని ఆరోపించారు.

## ఐ బొమ్మ ఇమ్మడి రవికి ఐదురోజుల పోలీసు కస్టడీ

మొదటిపేజీ తరువాయి

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ మూవీ రాకెట్ ఐ బొమ్మ కేసులో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఇమ్మడి రవిని మరింత లోతుగా విచారణ జరిపేందుకు పోలీసులు నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు. వారం రోజుల పోలీసు కస్టడీ కోరిన సైబర్ క్రైమ్ పోలీసులు.. కేసులో ఉన్న సాంకేతిక అంశాలు, డిజిటల్ ఆధారాలు, నెట్‌వర్క్ లింకులు తదితరాలను విశ్లేషించేందుకు రవిని ప్రత్యక్షంగా విచారించాల్సిన అవసరం ఉందని కోర్టుకు వివరించారు. కోర్టు ఈ పిటిషన్‌ను పరిశీలించి ఐదు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చింది.

ఇప్పటికే ఈ కేసుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా దృష్టి సారించింది. రవికి సంబంధించి ఫైనాన్షియల్ లింకులు, లావాదేవీలు, విదేశీ నిధుల ప్రవాహం వంటి అంశాలపై ఈడీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. కస్టడీ విచారణలో మరికొన్ని కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

పైరసీ రాకెట్ వెనుక ఉన్న మిగతా వ్యక్తులు, టెక్నికల్ మద్దతుదారులు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి అంశాలపై కూడా విచారణ జరగనుంది. ఈ కేసు తెలుగు సినిమా పరిశ్రమను కుదిపేసిన నేపథ్యంలో, పరిశ్రమ వర్గాలు, నిర్మాతలు, డిజిటల్ హక్కుల పరిరక్షణ సంస్థలు ఈ విచారణను ఆసక్తిగా గమనిస్తున్నాయి.

## సర్పంచ్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి

నవంబర్ 22న ఓటర్ల దరఖాస్తులు,అభ్యంతరాల పరిష్కారం

నవంబర్ 23న తుది ఓటర్ల జాబితా,పోలింగ్ కేంద్రాల ప్రచురణ

### 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు

మూడు విడతల్లో సర్పంచ్? ఎన్నికలను నిర్వహించేలా సర్కారు ప్లాన్ చేస్తున్నది. దీంతో ఒక్కో విడత పోలింగ్‌కు ఐదు రోజులలోపే గ్యాప్? ఉండనున్నది. ఈ లెక్కన డిసెంబర్ రెండో వారంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియను ముగించనున్నట్లు తెలుస్తున్నది. డెడికేటెడ్? కమిషన్? పంచాయతీ ఎన్నికల కోసం గతంలోనే రెండు విధాలుగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఇందులో ఒకటి బీసీలకు 42 శాతం ఉండగా.. ఇంకో దాంట్లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతం లోపు ఉండేలా రెడీ చేసింది. అయితే ఇప్పటికే సిద్ధంగా ఉన్న 50 శాతంలోపు రిజర్వేషన్ల జాబితాను మరోసారి పరిశీలించి.. ప్రభుత్వానికి నివేదించనున్నది. వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తుపై జరగవు. ఆయా అభ్యర్థులకు పార్టీలు మద్దతు మాత్రమే ఇస్తాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్? పార్టీ మద్దతుతో పోటీ చేసే స్థానాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది.

### మిగతా పార్టీలపై ప్రభావం

బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం మిగతా పార్టీలన్నింటిపై ప్రభావం చూపనున్నది. అనివార్యంగా ఇతర రాజకీయ పార్టీలు కూడా అదే మార్గాన్ని అనుసరించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీలో బీసీలకు రిజర్వేషన్ల సందర్భంగా అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయి. ఇప్పుడు ఆ రకంగా అమలు చేయపోతే .. ఆ పార్టీలకు బీసీలు దూరమయ్యే అవకాశం ఉంటుంది. బీసీలకు స్థానిక సంస్థల్లో చట్ట ప్రకారం ఇప్పటికే 22%-%23 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. దీనిని చట్టపరంగా 42 శాతంకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసింది. చివరకు హైకోర్టు స్టే ఇచ్చింది. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు ప్రకారం నడుచుకోవాలని సూచన చేసింది. ఈ క్రమంలో వచ్చే మార్చిలోగా పంచాయతీల్లో పాలక వర్గాలు కొలువుదీరకపోతే ఫైనాన్స్? కమిషన్? నుంచి రావాల్సిన దాదాపు రూ.3 వేల కోట్లు ల్యాప్స్? కానున్నాయి. ఫలితంగా పంచాయతీ ఎన్నికల్లో 50 శాతంలోపే రిజర్వేషన్లతో ఎన్నికలకు ప్రభుత్వం వెళ్తున్నది.

## సొంత పార్టీ నేతల వల్లే.. జూబ్లీహిల్స్ ఓడిపోయాం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

సొంత పార్టీలోని కొందరి తీరు వల్లే జూబ్లీహిల్స్ లో ఓటమి పాలయ్యామని, కొందరు కాంగ్రెస్ కోవర్టులుగా పనిచేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు కొందరు కార్యకర్తలు చెప్పారు. ఇవాళ తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ ఓటమిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు కార్యకర్తలు ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్ట తెలిసింది.

స్థానిక నేతలు, జిల్లాల నుంచి వచ్చిన బీఆర్ఎస్ నేతల మధ్య సమన్వయ లోపం కూడా ఓటమికి కారణమని చెప్పినట్టు సమాచారం. స్థానిక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ నేతలు బైపోల్స్ ను పెద్దగా పట్టించుకోలేదని చెప్పారు. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలు కరువయ్యారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పోల్ మేనేజ్మెంట్ ను ఎదుర్కోలేకపోవటం కూడా ఓటమికి కారణమని చెప్పుకొచ్చారు.

మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ లో కుట్ర పూరితంగా దొంగ ఓట్లు రాయించి అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. తండ్రి చనిపోయినా కూడా హరీశ్ రావు ఒక్క నిమిషం కూడా వృధా చేయకుండా పార్టీ కోసం పనిచేశారని ప్రశంసలు కురిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన వెంటనే బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని చెప్పారు. ఆ తర్వాత సంస్థాగత నిర్మాణం చేపడతామని అన్నారు. బూత్ ల వారీగా పటిష్టంగా కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎంత అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచారో రేవంత్ రెడ్డి అంతరాత్మకు తెలుసన్నారు. జీహెచ్ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్దంగా ఉందామని పిలుపునిచ్చారు. అందరమూ కలిసి కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని అన్నారు. సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఘటనతో దోషులుగా కశ్మీరీలపై అనుమానాలు

### - ఎక్కడికి వెళ్లినా అదోరకంగా చూస్తున్నారు
### - కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఆవేదన

కొంత మంది చేసిన ఉగ్రవాద చర్యలు కాశ్మీర్ లోయలోని నివాసితులందర్నీ కించపరుస్తున్నాయని, అందరూ అనుమానిస్తున్నారని, కాశ్మీర్ నుంచి బయటకు వెళ్లిన వారితో మాట్లాడేందుకు ప్రజలు దూరంగా ఉంటున్నారని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఢిల్లీ ఎర్రకోట కార్ బ్లాస్ట్‌కు పాల్పడిన ఉగ్రవాదుల్లో చాలా మంది జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వారే. వైద్యులుగా ఉంటూ ఉగ్రవాదానికి పాల్పడ్డారు. 2019లో ఉగ్రవాదం అంతా ఆగిపోతుందని చెప్పింది, కానీ జమ్మూ కాశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత కూడా ఏమీ జరగలేదని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిని చూస్తే, ఎవరూ తమ పిల్లల్ని కాశ్మీర్ నుంచి బయటకు పంపాలని అనుకోరని, ప్రతీచోట ప్రజలు మమ్మల్ని అవమానిస్తున్నారని, కాశ్మీరీలను దూషిస్తున్నారని ఒమర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ ఘటనకు కొంత మంది బాధ్యులు, కానీ కాశ్మీరీలందర్నీ బాధ్యులుగా చేసే వాతావరణం ఏర్పడిందని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో రిజిస్ట్రేషన్ అయిన వాహనాన్ని నడపడం నేరంగా భావిస్తున్నారు.ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు ఘటన అనంతరం కశ్మీర్‌లోని వైద్యులు, దేశంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న కశ్మీరీ విద్యార్థులను అనుమానంగా చూస్తుండటంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు వ్యక్తుల ఉగ్రవాద చర్యలకు కశ్మీరీ ప్రజలందరిని బాధ్యులను చేయడం సరికాదని, ఎక్కడ తమను బాధ్యులను చేస్తారోననే భయంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు కూడా కశ్మీర్ ప్రజలు భయపడుతున్నారని అన్నారు. బాంబు పేలుళ్లు, పౌరలను చంపడం ఆగిపోలేదు. ఇవి ఆగాలి. కశ్మీర్‌లో ఎంతో రక్తపాతం చూశాం. ప్రస్తుత పరిస్థితుల్లో తమ పిల్లలను కశ్మీర్ బయటకు పంపేందుకు తల్లిదండ్రులెవరూ ఇష్టపడం లేదు. ప్రతిచోటా జనం కశ్మీరీలను అనుమానంగా చూస్తున్నారు. వారిపై బురద చల్లుతున్నారు' అని ఒమర్ అన్నారు. తాను జమ్మూకశ్మీర్ నెంబర్ ఉన్న వాహనంతో ఢిల్లీకి వెళ్లాలంటే ఎక్కడ ఆపి తనిఖీలు చేస్తారోనని భయపడుతున్నట్టు చెప్పారు.

ఢిల్లీ పేలుడు ఘటనపై ఒమర్ అబ్దుల్లా తండ్రి, జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైట్ కాలర్ వైద్యులు ఈ మార్గాన్ని ఎందుకు ఎంచుకోవాల్సి వచ్చింది? దీనికి కారణం ఏమిటి? అని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులను ఈ ప్రశ్నలు అడగాలని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని అన్నారు. రెండు దేశాలు మరోమారు తమ సంబంధాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. స్నేహితులను మార్చవచ్చు కానీ పొరుగువారిని మార్చలేమంటూ మాజీ ప్రధాని వాజ్‌పేయి చెప్పిన మాటలనే తాను పునరావృతం చేయాలని అనుకుంటున్నానని పేర్కొన్నారు. దేశంలో మళ్లీ ఉగ్రదాడుల నేపథ్యంలో మరో ఆపరేషన్ సిందూర్ ఉంటుందేమోనని అన్నారు.

## చంద్రబాబు కాపీనేత.. ఏది మంచిదైతే అది తనదేనని ప్రచారం

### - వైసిపి రైతుభరోసాకు కాపీయే అన్నదాత సుఖీభవ
### - మాజీమంత్రి కురసాల కన్నబాబు విమర్శలు

చంద్రబాబు ఒక కాపీ నేత.. ఎక్కడైనా ఒక బెస్ట్ ఉంటే దాన్ని తీసుకుని ఇది నాదేనని చెప్పుకోవటంలో దిట్ట అని వైసీపీ మాజీమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం.. వైసీపీ రైతు భరోసా పథకానికి కాపీ.. రైతులను అప్పుల కోసం తిరగొద్దనే లక్ష్యంతో రైతు భరోసా పథకం తెచ్చిన జగన్.. గతంలో చంద్రబాబు హయాంలో ఎన్నికల హామీలు ఎగ్గొట్టడం అలవాటు అయింది. కానీ, జగన్ ఇచ్చిన.. ఇవ్వని హామీలు కూడా అమలు చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికలకు ముందు అన్నదాత సుఖీభవ పథకం-పీఎం కిసాన్ కు అదనమని చెబుతున్నారు.. తొలి ఏడాది రైతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని మాజీమంత్రి కురసాల కన్నబాబు తెలిపారు. అయితే, గత వైసీపీ హయంలో 53 లక్షల మందికి పథకాన్ని అమలు చేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం 7 లక్షల మందికి ఎగ్గొట్టారు అని మాజీ మంత్రి కన్నబాబు పేర్కొన్నారు. 7 లక్షల మందికి తగ్గటమంటే రాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని వదిలేశారు.. లేకుంటే వలస వెళ్లారు.. వాళ్లకు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదా.. అంటే ఇది ప్రభుత్వ వైఫల్యం కాదా.. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 53 లక్షల మందికి 34 వేల కోట్లకు పైగా ఇచ్చారు.. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కొక్క రైతుకు 40 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక, ఇప్పటి వరకు రూ. 4,685 కోట్లు మాత్రమే ఇచ్చారని కురసాల కన్నబాబు తెలిపారు. ఇవ్వాల్సిన దాని కన్నా ఇంచుమించి 17 వేలకోట్లు కోత పెట్టారు.. కూటమి ప్రభుత్వం రైతులకు మొత్తం 16,746 కోట్లు బాకీ పడింది.. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేసిన ఘటన జగన్ కి దక్కింది.. భూ యజమాని హక్కులు కాపాడుతూ సీసీఆర్సీ కార్డులు తీసుకువచ్చాం.. ఇప్పుడు కౌలు రైతులకు ఈ పథకం వర్తింపజేయలేదు.. రైతుల పట్ల మీకు చిత్తశుద్ధి లేదు.. అన్నీ సంక్షేమ పథకాలు కూడా కౌలు రైతులకు అందించిన ఘనత ఒక్క జగన్ దే.. ఏరుదాటాక తెప్ప తగలేసినట్లుగా వారిని కౌలు రైతులను చంద్రబాబు వదిలేశారని వైసీపీ నేత కన్నబాబు అన్నారు.

## జగిత్యాల జిల్లాలో తీవ్ర చలిగాలులు



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
రాష్ట్రంలో చలి వణికిస్తోంది. ఇక ఉత్తర, పశ్చిమ జిల్లాల్లో ఇవాళ చలి గాలులు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. జగిత్యాల, కొమురం భీం, సిరిసిల్ల, సిద్ధిపేట, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు అత్యల్పంగా ఉంటాయని పేర్కొంది. మంగళవారం కనిష్ఠంగా సిర్పూర్‌లో 6.8 డిగ్రీలు నమోదైంది. మరోవైపు ఈ నెల 22న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని, దీంతో 3 రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది.

## జ్వరంతో బాలుడి మృతి



**కొండబత్తిని అమర్ నాథ్, కరపత్రం ప్రతినిధి**
మంగళవారం కోరుట్లలో ఐదేళ్ల బాలుడు వేదాన్ష్ మృతికి వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ బాధితుల కుటుంబ సభ్యులు ప్రైవేటు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. సోమవారం జ్వరం, విరేచనాలతో ఆసుపత్రికి వెళ్లిన బాలుడికి వైద్యం అందించినా, మంగళవారం ఆరోగ్యం విషమించి మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు మృతదేహాన్ని పరిశీలించి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రక్త నమూనాలు సేకరించారు. అనంతరం బాధితులు ఆందోళన విరమించారు.

## బాల్య వివాహాలపై అవగాహన సదస్సు




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సీడీపీఓ మణెమ్మ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, అంగన్వాడి సూపర్ వైజర్లు బాల్య వివాహ చట్టం-2006, పోక్సో చట్టం-2012, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లలోపు అమ్మాయిలకు, 21 ఏళ్లలోపు అబ్బాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, దీనికి రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా పడుతుందని తెలిపారు.

## బోడుప్పల్ లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బోడుప్పల్ నగరపాలకసంస్థ ఇందిరానగర్ చౌరస్తాలో ఆమె విగ్రహానికి మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ భూక్య సుమన్ లు పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మహిళా, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ పాడ్స్ పంపిణీ చేసిన మహిళా కాంగ్రెస్








**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా మహిళా కాంగ్రెస్ కార్యక్రమాలు.నూతనంగా ప్రవేశ పెట్టిన నారి న్యాయ్ పథకంలో భాగంగా జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని 24వ వార్డులో మెట్ పల్లి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు 24వ ఇంచార్జ్ ఆదుర్తి హరిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, చదువుకునే విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది.
ఈ పథకం ద్వారా చదువుకునే విద్యార్థినులకు ప్రతి నెల సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## వీణవంక మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు





**కరపత్రం ప్రతినిధి వీణవంక నవంబర్ 19**
కరీంనగర్ జిల్లా వీణవంక మండల మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ ఫొటోకీ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు
ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఎండీ సాహెబ్ హుస్సేన్ కర్ర భగవాన్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి లు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయం .
ఈ రోజుకు కూడా అన్ని ప్రభుత్వాలు ఇందిరమ్మ పాలన తేవాలని ఆదర్శంగా తీసుకుని చిరస్థాయిగా నిలుస్తున్న ఇందిరమ్మకు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులు అర్పిస్తున్నాం..
అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈదేశ యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత కోసం జాతీయ భావం ,అభివృద్ధి పెదల పట్ల పూర్తి శ్రద్ధ అన్ని రకాల అంశాలను ప్రాధాన్యత ఇచ్చిన ఇందిరా గాంధీ స్ఫూర్తి ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు గరీబీ హటావో అనే నినాదంతో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆమెది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి రాజి రెడ్డి,గంగాడి తిరుపతి రెడ్డి, ఒడ్డపల్లి కొమురయ్య, ఈదునూరి పైడి కుమార్, మసాడి చొక్కా రావు,అడిగొప్పుల సంపత్,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,కర్ర తిరుపతిరెడ్డి, పర్లపల్లి రమేష్, మార్కెట్ డైరెక్టర్ మాదాసు సునీల్, కామిడి శ్రీపతి రెడ్డి, ఎండీ రషీద్ ధర్మ కర్త జున్నుతుల మధుకర్ రెడ్డి నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, గాజుల శ్రీనివాస్,బొంగోని ప్రశాంత్, పర్లపల్లి ప్రసాద్, పత్తి సమ్మిరెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అందె కుమార్, గట్టయ్య, సురేష్, ఎండీ రజాక్ గ్రామ అధ్యక్షులు అలేటి శ్రీపాల్ రెడ్డి,మ్యాడగొని కుమారస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు పోతారవేన సతీష్,ఒరేం అఖిల్ సేవ దళ్ అవాల రామకృష్ణ, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వాస్తవాలు ఏమిటో న్యాయస్థానం నిర్ణయిస్తుంది

- గట్టు కిషన్ రావు వాక్యాలు ఖండించిన బీఆర్ఎస్ నాయకులు




**కరపత్రం ప్రతినిధి మంథని నవంబర్ 19**
మంథని: వాస్తవాలను నిర్ణయించే అధికారం న్యాయ వ్యవస్థలకు ఉందని, న్యాయవ్యవస్థ వాస్తవాలను నిర్ణయించి దోషులను శిక్షిస్తుందని మంథని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో బీఆర్ఎస్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. పాత్రికేయుల సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మంథని మండలం మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ....మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పై గట్టు వామన్ రావు తండ్రి కిషన్ రావు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం పైన పూర్తి విశ్వాసం బీఆర్ఎస్ పార్టీకి ఉందని వారు తెలిపారు. న్యాయవాద దంపతుల హత్య కేసు విషయంలో సిబిఐ ని ఆహ్వానించింది తమ నాయకుడు పుట్ట మధుకర్ అని వారు గుర్తు చేశారు. పుట్ట మధుకర్ ఎదుగుదల చూసి ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. న్యాయవాద దంపతుల హత్య కేసు విషయంలో గట్టు వామన్ రావు తండ్రి చేసినటువంటి వాక్యాలను వారు గుర్తు చేశారు. న్యాయవాద దంపతుల హత్య కేసులో సిబిఐ క్షుణ్ణంగా విచారణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. భారత న్యాయ స్మృతి ప్రకారం వందమంది దోషులు తప్పించుకున్న పర్లేదు కానీ ఒక్క నిర్దోషికి శిక్ష పడవద్దు అనే సిద్ధాంతాన్ని మేము బలంగా నమ్ముతామని వారు తెలిపారు. న్యాయస్థానాలు నిజ నిజాలు ఏంటో తెలుసుకొని దోషులను శిక్షిస్తుందని వారు గుర్తు చేశారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు జనాలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక న్యాయవాద దంపతుల హత్య కేసులో ఇరికించేందుకే వామన్ రావు తండ్రి కిషన్ రావు వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రంగా వ్యతిరేకించారు. న్యాయవాదుల హత్య కేసులో తనకు రూ. 100 కోట్లు ఇస్తానని ఏ న్యాయవాది అన్నారో, ఆ న్యాయవాది పేరు బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అట్టి విషయంలో కూడా సిబిఐ విచారణ జరిపించాలని వారు కోరారు. ఈ పాత్రికేయుల సమావేశంలో మంథని మండల యువజన విభాగం అధ్యక్షుడు కొండ రవీందర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పెగడ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, నాయకులు జంజర్ల శేఖర్, పుప్పాల తిరుపతి, పిల్లి సత్తయ్య, పుట్టపాక మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు యాకూబ్, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత నాది..

- హిందూ ధర్మాన్ని, హిందువుల మనోభావాలను గౌరవిస్తా
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్







**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 19:**
సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత నాదని.. హిందూ ధర్మాన్ని, హిందువుల మనోభావాలను గౌరవిస్తానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెల్లడించారు. రామగుండం బి పవర్ హౌజ్ జంక్షన్ వద్ద రామగుండం గుట్టపై రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ సంకల్ప దీక్షతో ధనుర్భాన రామాంజనేయ స్వామి 108 అడుగుల విగ్రహ ప్రతిష్టాపన కోసం నిర్మాణం అవుతున్న స్థలంలో బుదవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ధనుర్భాన రామాంజనేయ స్వామి ట్రస్ట్ సభ్యులు ఏబీసీ రెడ్డి, కందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుట్టపై అన్ని ఏర్పాట్లు చేయగా, దాదాపు 108 జంటలతో రామగుండంలోని వేదపండితులు అందరూ తరలివచ్చి అత్యంత వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. దాదాపు రెండు గంటలపాటు అశేష భక్తవాహిని నడుమ స్వామి ఆలయం ఆవరణంలో వ్రతాన్ని నిర్వహించారు. వ్రతం అనంతరం వ్రతం ఆచరించిన వారితో పాటు అక్కడకు వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు. అలాగే కొండపై అందరికీ కార్తీక మాస భోజనాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ప్రాంతాన్ని ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చడానికి తన శాయశక్తులా ప్రయత్నిస్తున్నానని తెలిపారు. ఆ దేవుని ఆశీస్సులతో ఈ కొండపై 108 అడుగుల ధనుర్భాన రామాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నామని తెలిపారు. అలాగే ఇక్కడే శివుని ఆలయం, అమ్మవారి ఆలయం, మానస దేవి ఆలయం నిర్మాణం చేస్తామని వెల్లడించారు. రాముని గుండాలపై ఆగిపోయిన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరిని నడి ఒడ్డున ఉన్న పోచమ్మ మైదానంలోనీ పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని, శ్రీ కోదండ రామాలయంలో గోపురాలను నిర్మాణం చేయబోతున్నామని త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఇవే కాకుండా ఇప్పటికే అనేక గ్రామాల్లో వివిధ ఆలయాలను నిర్మాణం చేపట్టామని, సనాతన ధర్మాన్ని కాపాడే బాధ్యత తనదనీ, హిందూ ధర్మాన్ని, మనోభావాలను కూడా కాపాడుతామని, అలాగే ముస్లింల, క్రిస్టియన్ల మనోభావాలను కూడా కాపాడుతామని తెలిపారు. ఇక్కడ గోదావరి ఒడ్డున వేద పాటశాల కావాలని కోరారనీ, తన సొంత ఖర్చులతో వేద పాటశాలను కూడా నిర్మిస్తాననీ వెల్లడించారు. స్వామి వారి వ్రతంలో పాల్గొన్నవారికి, వ్రతాన్ని తిలకించిన వారికి ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని, అందరూ బాగుండాలనీ, తనపై తప్పుడు ప్రచారం చేసే వారు కూడా బాగుండాలనీ ఎమ్మెల్యే కోరుకున్నారు.

## ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మొండెద్దుల మల్లేష్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 19:**
గోదావరిఖని చౌరస్తా టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం ఇద్దరు పోటీ చేయడం జరిగింది. అసోసియేషన్ సభ్యులు 128 ఉండగా, 120 మంది సభ్యులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. జరిగిన ఎన్నికల్లో 72 ఓట్లు మొండెద్దుల మల్లేశ్ కు రాగా, అసాల స్వామికి 48 ఓట్లు వచ్చాయి. అధ్యక్షుడుగా మొండేద్దుల మల్లేష్ గెలుపొందారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ నా గెలుపు అసోసియేషన్ సభ్యులందరి గెలుపు అన్నారు. 2013లో, 2021లో, ప్రస్తుతం 2025తో మూడవ సారి ఘన విజయం సాధించామన్నారు. త్వరలోనే నూతన కమిటీని నియామకం చేయడం జరుగుతుందన్నారు. ట్యాక్సీ అసోసియేషన్ సభ్యుల సమస్యల సాధన కోసం కృషిచేస్తామన్నారు. ఓటు వేసి గెలిపించిన సభ్యులందరికీ మొండెద్దుల మల్లేష్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గెలుపొందిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులతో కలిసి స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ క్యాంపు ఆఫీస్ లో కలిసి ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించగా, విజయం సాధించిన మల్లేష్ కు అభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ సభ్యుల సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ముస్క లక్ష్మణ్, బోగోజుల బాపన్న, శ్రీనివాస్, పంజాల తిరుపతి, బేతి రవి, ఇరుగుల వినోద్, మామిడి రాజయ్య, దుర్గం మొగిలి, ఈద రాజమౌళి, బండ రాజయ్య, వేముల సాయి, బొంగోని తిరుపతి, జనగామ సాయి, అక్కెపల్లి శ్రీనివాస్, రామగిరి క్రాంతి, మధు, నంది రాకేష్, రావుల సతీష్, రౌతు చంద్రమౌళి, మాతంగి మల్లేశ్, బసాని సంతోష్, పొనగంటి శ్రీనివాస్, తోట మహేందర్, బొడ్డు సుమన్, రామగిరి శ్రీనివాస్, రాసపల్లి శంకర్, గౌరీ మహేందర్, కర్రావుల రామరాజు, తోటపల్లి సతీష్, మామిడి సాయి, గాడవెన కుమార్, పులి నేతాజీ, పట్టా అనిల్ కుమార్, బండ సతీశ్, ఇంతియాజ్, మతీన్, యాసిర్, జహంగీర్, యూసఫ్, తదితరులు ముఖ్యులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట మండల కేంద్రంలో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 19**

బుధవారం రోజున దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ గారి ఆదేశాల మేరకు, ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ**

ఇందిరా గాంధీ స్వాతంత్ర్య పోరాటం మొదలు భారత ప్రధాని వరకు దేశానికి ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకురాలు అని అన్నారు.

ఇందిరా గాంధీ ప్రధానిగా అనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశ ప్రగతికి బాటలు వేశారని అన్నారు.

ప్రధానంగా ఈమె హయంలో రాజభరణాల రద్దు, గరీబీ హటావో, 20 సూత్రాల కార్యక్రమం, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విమోచన, 1971 పాకిస్తాన్తో యుద్ధంలో గెలుపు మొదలగు సంఘటనల వల్ల ప్రజాదరణ పొన్నారని అన్నారు.





ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 నుంచి అక్టోబర్ 31, 1984 వరకు భారతదేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి. ఆమె 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా మన దేశానికి గొప్ప సేవలు అందించిన ఘనత ఆమెది అని తెలిపారు.

ఇందిరా గాంధీ గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అన్నారు, ఆ మహా నాయకురాలి ఆదర్శంతో నేటి తరం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, మార్కెట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, పెద్ది శివ కుమార్, కల్లెం సత్యనారాయణ రెడ్డి, జిల్లెల తిరుపతి రెడ్డి, గోడిషాల పరమేశ్వర్, గోలి కిరణ్, బొమ్మ శ్రీనివాస్, కిషన్ రెడ్డి, మూడెత్తుల మల్లేశం, గోపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మీస రాజయ్య, గురుకుంట్ల స్వామి, బండి మల్లయ్య, బైరెడ్డి కొండాల్ రెడ్డి, మర్రి వీరారెడ్డి, గడ్డి శ్రీనివాస్, తోడేటి కిషన్, మ్యాడద తిరుపతి రెడ్డి, మేకల సురేష్, మూడెడ్ల రమేష్, గొడుగు మానస, ఆరే రమేష్ రెడ్డి, గైకోటి రాజు, మంకు ఐలయ్య, భోగం పృథ్వీ, గుండారపు సాయి, గూడెపు ఓదేలు, మానసాని రవి, పెద్ది అభిలాష్, మరపెల్లి వంశీ, జక్కు కుమార్, రేణుకుంట్ల రవీందర్, కంచర్ల రవి, రాజేశం, జలేందర్ రెడ్డి, తాడేం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అరటి పండ్లు పంపిణీ

**కరపత్రం ప్రతినిధి వీణవంక నవంబర్ 19**

కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో తేది:19-11-2025 రోజున ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్నముదిరాజ్ వీణవంక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలలోని సుమారు 250 మంది విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేసి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సమ్మన్న మాట్లాడుతు భారత మాజీ ప్రధాని దేశం కోసం ఎన్నో సంస్కరణలు




తీసుకొచ్చి దేశ సేవ చేసి,ప్రాణాలు త్యాగం చేసినారాని ఆమె సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి అధ్యక్షులు మరియు టిపిసిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా సాంస్కృతి సేన అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ,ప్రచార కార్యదర్శి ధరిపెల్లి మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు హుజురాబాద్



నియోజకవర్గం ఇంచార్జ్ పొట్టాల శివ,అధ్యక్షులు మారముల్ల కిరణ్, జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునిల్, వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గంగాడి రాజిరెడ్డి ,గోనెల అఖిల్, జెడ్ పి హెచ్ ఎస్ ఇంచార్జ్ హెచ్ ఎం చంద్రమౌళి,వెంకటరాజం, లింగయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించిన విద్యోదయ విద్యాసంస్థలు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 19**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల , 5 పొల్యూషన్, బిప్లాస్టిక్ తగ్గింపు, స్వచ్ భారత్, హెల్మెట్ వినియోగం , డ్రంక్ అండ్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యార్థిని, విద్యార్థులు ఫ్లెక్సీలను ప్లకార్డ్స్ లను ప్రదర్శిస్తూ విద్యోదయ పాఠశాల నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీలో పాల్గొనడం జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ఎన్నో ప్రమాదాలు నివారించవచ్చు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం మన జీవన రక్షణకే" అని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ, "విద్యార్థులు చిన్న వయస్సులోనే సమాజానికి ఉపయోగపడే విలువలను



నేర్చుకుంటూ ఇలాంటి ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయం.పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం గురించి ప్రతి ఇంటికి ఈ సందేశం వెళ్లేలా చూడాలి" అనిఅన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఆర్యన్ కౌశిక్ విద్యోదయ మాట్లాడుతూ, "సమాజాభివృద్ధికి తోడ్పడే విలువలను విద్యార్థుల్లో పెంపొందించడం మా పాఠశాల ప్రధాన లక్ష్యం. ఈ అవగాహన ర్యాలీ ద్వారా పిల్లలు నేర్చుకునే సందేశాలు భవిష్యత్తులో భారత పౌరులుగా వారిని మరింత బాధ్యతాయుతంగా తీర్చిదిద్దుతాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం మాకు సంతోషాన్ని మరియు పాఠశాల గౌరవాన్ని పెంచాయని తెలిపారు.









# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు

- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు.

**కరపత్రం ప్రతినిధి అందోలు**

ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం మాజి కౌన్సిలర్ చిట్టిబాబు మాట్లాడుతూ దేశంలో గరీబ్ హటావో అనే నిదానంతో బడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన ఘనత




ఇందిరమ్మకే దక్కుతుందని మెదక్ పార్లమెంట్ సభ్యురాలుగా గెలిచి ప్రధాని అయిందని మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది ఇందిరాగాంధీ అని అన్నారు

ఓడిఎఫ్, బీడీఎల్ వంటి కర్మ గారాలు




ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు వేళా ఉద్యోగాలు కల్పించారు అని ఆయన చెప్పుకొచ్చారు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి సిలింగ్ ద్వారా భడా భూస్వాముల నుండి తీసుకొని భూమిలేని నిరుపేద రైతులకు భూములు ఇచ్చి రైతుల గరీబోళ్ల పక్షాపాతిగా ఇందిరా గాంధీ నిల్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జి మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, లక్ష్మణ్, శరత్ బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ యాదయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖలేద్, కాంగ్రెస్ నాయకులు డాకూరి శ్రీనివాస్, కోషికే రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, పోచయ్య, జిశాన్, చోటు ఖాన్, అడ్డు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..

-సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన
-ఇందిరా గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన
-నీలం మధు ముదిరాజ్..

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**

తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.



బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా చిట్కూల్ లోని ఆయన నివాసం వద్ద, పేదలకు ఆమె అందించిన సంక్షేమాన్ని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెల్లో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. నాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని పేర్కొన్నారు.

# ఉక్కు మహిళా ఇందిరమ్మ...

- మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు
- రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 19:**



మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేసిన ఉక్కు మహిళా ఇందిరమ్మ అని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ అన్నారు. గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దూళికట్ట సతీష్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరమ్మగా నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ఉక్కు మహిళా ఇందిరమ్మ పేద ప్రజలకు అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ బొమ్మ నిర్వాహకుడు రవి నీ క్షేమించాలి...

- అని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ
- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి గవర్నమెంట్ కి విజ్ఞప్తి



**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 19**

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి చేసింది తప్పు అయినందున పెద్ద మనసు చేసుకుని సినిమా ఇండస్ట్రీ వాళ్ళు అధికార ప్రభుత్వాం ఒక్క స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ వదిలేయాలి అని మాట్లాడారు ఇమ్మడి రవి నీ పట్టుకున్నందుకు హైదరాబాద్ సి. పి సజ్జనార్ కి. సి. వి ఆనంద్ ని తెలంగాణ ప్రజలు చాలా అభినందిస్తున్నారు. అని అన్నారు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ పట్టుకున్నట్టే మూవీ రూల్స్ నిర్వాహకుడు నీ కూడా పట్టుకోవాలి అని అన్నారు సినిమా థియేటర్ లో సామాన్య ప్రజలు సినిమా చూడకుండా ఇష్టం వచ్చినట్టు టికెట్ల రేట్లు పెంచారు అని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా ఇండస్ట్రీ వాళ్ల అధికార ప్రభుత్వం కలిసి సామాన్య. ప్రజలు సినిమా చూసేలాగా టికెట్ల ధర నీ తగ్గించాలని సూర స్రవంతి.డిమాండ్ చేశారు. సినిమా టికెట్స్ మీద ఉన్న ఇంట్రెస్ట్ రైతుల మీద ఉంటే మన రాష్ట్రంలో ఎలాంటి పేదరికం ఉండదని అన్నారు సినిమా చూసిన వాడి జేబు కాలి అవుతుంది సినిమా తీసిన వాడి ఆదాయం కోట్ల లో ఉంటుందని సూర స్రవంతి వాపోయారు ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి నీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చి వదిలేసి కొన్ని రోజులు పోలీస్ నిఘా లో పెట్టీ ఇమ్మడి రవి తెలివి తేటలు నీ. సైబర్ క్రైమ్.పోలీసు వాళ్ళు మంచి కి వాడుకోవాలని సూర స్రవంతి మాట్లాడారు..

# ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



- పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ పట్టణంలోని మహంకాళి గుడి వద్ద బుధవారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత ప్రధానిగా అనేక సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన గొప్ప నారీమణి ఇందిరాగాంధీ అని, బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులో దాచుకునే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీ అని వారన్నారు. కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాద్ కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బోందిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మర్రిపెల్లి రాజు, వలీ ముహమ్మద్, మైలారం రాము, రమేష్, పోకల అశోక్, తదితరులు ఉన్నారు.

# రాజన్న 27 రోజుల హుండీ ఆదాయం 2.3కోట్లు



**కరపత్రం ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి హుండీల లెక్కింపు బుధవారం ఆలయ ఓపెన్ స్లాబ్ లో జరిగింది. 27 రోజులకు గాను రెండు కోట్ల మూడు లక్షల 25వేల 676రూపాయల నగదు, బంగారం 228 గ్రాములు,వెండి:14 కిలోల 300 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.